

వ్యాధి సోకిన పశువు(ఫైల్)

పశువులలో పెరుగుతున్న ముద్దచర్మ వ్యాధి

ఆదిలాబాద్ రూరల్, జూలై 25(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ముద్దచర్మ వ్యాధి (లంపి స్కీన్) భారీన పడుతున్న పశువుల సంఖ్య పెరుగుతుంది.ముఖ్యంగా ఆవులు, ఎద్దులు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నాయి. ఈ వ్యాధి అంటూ వ్యాధి కావడంతో వర్షాకాలం అపరిశుభ్ర వాతావరణం పెరగడంతో ఈగలు, దోమలు పెరిగి పోయి వ్యాధి వ్యాపించడానికి కారణమవుతున్నాయి. ఈ వ్యాధి వైరస్ ద్వారా సోకుతుందని పశు వైద్యాధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్న లేగదూడలకు ఈ వ్యాధి సోకి చికిత్స తొందరగా లభించక పోతే.. వారం రోజుల్లోనే చనిపోయే ఆస్కారం ఉందని అంటున్నారు. ఆవులకు, ఎడ్లకు కూడా పది రోజుల లోపే చికిత్సను అందించాలని.. లేకపోతే అవి కూడా చనిపోయే ప్రమాదం ఉందని పశువైద్యులు తెలియజేస్తున్నారు. యజమానులు వ్యాధి సోకకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే పశువులను గమనిస్తూ తగు నివారణ చర్యలు పాటించాలని వైద్యులు కోరుతున్నారు. అయితే ఈ వ్యాధికి సంబంధించిన మందులు ప్రభుత్వ పశు వైద్యశాలలో పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని, ఈ మందులు అందుబాటులో ఉంచాలని రైతులు, పాడి పశువుల యజమానులు వైద్యులను కోరుతున్నారు.

ఏపీఎంలకు బదిలీల కౌన్సెలింగ్

ఆదిలాబాద్ టౌన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, తెలంగాణ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సూచనల మేరకు శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో 24 మంది ఏపీఎంలకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. దీనిలో భాగంగా 7 మండలాలకు ఒక్కొక్కరి చొప్పున, రెండు ఎస్‌వీఈపీ బ్లాక్ లకు ఇద్ద రు, డీఆర్‌డీఓ కార్యాలయానికి అయిదుగురిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఫటాఫట్

జిల్లాకు 9,093 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

- సి.బసవేశ్వర్, పీడీ, గృహ నిర్మాణ శాఖ, ఆదిలాబాద్



ప్రశ్న: ఇప్పటి వరకు జిల్లాకు ఎన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి?

జవాబు: మొదటి, రెండవ విడతల్లో కలిపి జిల్లాకు 9093 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి.

ప్ర: ఇళ్ల నిర్మాణ పనులు ఎలా కొనసాగుతున్నాయి?

జ: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 6,402 ఇళ్లకు మార్క్‌కోడ్ ఇవ్వడం జరిగింది. ఇందులో 1664 బేస్మెంట్‌లు పూర్తయ్యాయి. మరో 160 రూఫులెవల్‌కు చేరుకున్నాయి. 42 ఇళ్లు స్లాబ్ లెవల్‌లో ఉన్నాయి.

ప్ర: ఇళ్లకు సక్రమంగా బిల్లులు చెల్లిస్తున్నారా?

జ: బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి సమస్యలు లేవు. 1274 బేస్మెంట్‌లకు 134 రూఫులెవల్, 23 స్లాబ్ లెవల్ ఇళ్లకు ఇప్పటి వరకు రూ.14కోట్ల 54లక్షల బిల్లులను చెల్లించడం జరిగింది.

ప్ర: బిల్లుల చెల్లింపులు, ఇళ్ల మంజూరులో ఏమైనా టెక్నికల్ సమస్యలు వస్తున్నాయా?

జ: చిన్నపాటి సమస్యలు ఉన్నాయి. కొందరు సర్వే సమయంలో ఇన్‌వ్యాలిడ్ అకౌంట్లను ఇవ్వడంతో బిల్లుల చెల్లింపులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అలాగే కొన్ని చోట్ల నెట్‌వర్క్ సమస్యలు ఉండడంతో ఫొటో అప్‌లోడ్ ఆలస్యమవుతుంది. మరేమీ పెద్దగా సమస్యలు లేవు.

ప్ర: ఎప్పటిలోగా గృహ ప్రవేశాలను చేపడుతారు?

జ: పూర్తయిన ఇళ్లలోకి ఆగస్టులోనే గృహ ప్రవేశాలు చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే స్లాబ్‌లెవల్ ఇళ్లలోకి త్వరలోనే గృహ ప్రవేశాలు జరుగుతాయి.

ప్ర: అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయలేదన్న విమర్శలు వస్తున్నాయి కదా?

జ: ప్రాధాన్యత క్రమంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తాం. ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 కింద లబ్ధిదారులను గుర్తించడం జరిగింది. ప్రస్తుతం ఎల్ 1 కింద ఉన్న లబ్ధిదారులకు మాత్రమే ఇళ్లను మంజూరు చేస్తున్నాం. మిగితా వారికి మరో విడతలో ఇళ్లను మంజూరు చేస్తాం.

- ఆదిలాబాద్, ఆంధ్రజ్యోతి



● ఉట్నూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

● ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మందులు

ఆస్పత్రుల్లో మందుల్లేవ్..

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వేధిస్తున్న మందుల కొరత
- కడుపునొప్పి, విరోచనాల మందుల కోసం ప్రైవేట్‌కే పరుగులు
- సీజనల్ వ్యాధుల వ్యాప్తితో దవాఖానాల పాలవుతున్న రోగులు
- చోద్యం చూస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

ఆదిలాబాద్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్ మొదలు కావడంతో విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ముసురు వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో చలి జ్వరాలతో జనం వణికి పోతున్నారు. కలుషిత నీటితో డయేరియా, మలేరియా లాంటి వ్యాధుల భారీన పడుతున్నారు. జిల్లాలో 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లు, 5అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. వీటి పరిధిలో నిత్యం వందలాది మంది రోగులు ఆసుపత్రులకు వైద్యం కోసం వస్తుంటారు. అంతటా వైద్యసేవలు సక్రమంగానే అందుతున్న పూర్తిస్థాయిలో మందుగోలీలు దొరకడం లేదని రోగులు వాపోతున్నారు. ముఖ్యంగా కడుపునొప్పి, గ్యాస్‌ప్రాబ్లమ్, ప్రసవాల సమయంలో వాడే మందులు, ఇంజెక్షన్స్, విరోచనాలు, చిన్నపిల్లల కడుపునొప్పికి అవసరమైన మందుల కొరత ఉన్నట్లు తెలుస్తుంది. కొన్ని ఆసుపత్రుల్లో మందుల కొరత ఉండడంతో ప్రత్యామ్నాయంగా మరో మెడిసిన్‌తో వైద్య సేవలను అందిస్తున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు. అయితే వానకాల సీజన్ ముందే అన్నిరకాల జాగ్రత్తలతో అప్రమత్తం కావాల్సి ఉన్న వైద్యఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. మందుల కొరతపై 'ఆంధ్రజ్యోతి' క్షేత్రస్థాయి పరిశీలన..

సీజనల్ వ్యాధుల ముప్పు

చలి జ్వరంతో ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్తున్న కొన్ని రకాల మందుల కొరతతో ప్రైవేటుకే పరుగులు పెట్టాల్సి వస్తుంది. సీజనల్ వ్యాధుల తీవ్రత పెరుగుతున్న వాటికి సంబంధించిన మందుల కొరత కనిపిస్తుంది. కడుపునొప్పి, జలుబు, దగ్గు, విరోచనాలు, గ్యాస్‌ట్రబుల్, యాసిడిటీ, సాధారణమైన వ్యాధులకు సంబంధించిన మందులు ఆసుపత్రుల్లో దొరకడం లేదంటున్నారు. ముఖ్యంగా కలుషిత నీరు, అపరిశుభ్రతమైన పరిసరాలు, ఇతర కారణాల వల్ల వైరల్ ఫీవర్స్, టైఫాయిడ్, మలేరియా జ్వరాలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. సరైన జాగ్రత్తలు, మందులు వాడితేనే జ్వరం తీవ్రత తగ్గుతుంది. అలాగే కలుషిత నీటితో ముఖ్యంగా ఏజెన్సీ మారుమూల గ్రామాలలో డయేరియా కేసులు పెరుగుతున్నాయి. కానీ విరోచనాలకు సంబంధించిన మందులు కొన్ని ఆసుపత్రుల్లో దొరకడం లేదని రోగులు చెబుతున్నారు. వివిధ రకాల వ్యాధులతో రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. కానీ మందుల కొరత కారణంగా ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి నష్టపోతున్నారు. క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితికి అధికారులు చెప్పే లెక్కలకు ఎలాంటి పొంతన లేకుండానే పోతుందన్న విమర్శలు వస్తున్నాయి. కొన్ని రకాల

(తరువాయి 6వ పేజీలో...)

మందుల కొరత మా దృష్టికి రాలేదు

: డాక్టర్ మనోహర్, ఏజెన్సీ అదనపు డీఎంహెచ్‌వో



ఆసుపత్రుల్లో కొన్ని రకాల మందుల కొరత ఉన్నట్లు ఇప్పటి వరకు మా దృష్టికి రాలేదు. ఉంటే వెంటనే పరిశీలించి మందులను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎక్కడ మందుల కొరత తలెత్తినట్లు వైద్యులు మా దృష్టికి తీసుకురాలేదు.

ప్రత్యామ్నాయంగా వైద్య సేవలను అందిస్తున్నాం

: డాక్టర్ రాథోడ్ నరేందర్, డీఎంహెచ్‌వో, ఆదిలాబాద్



ఎక్కడైనా కొన్ని రకాల మందుల కొరత ఉంటే ప్రత్యామ్నయంగా వైద్య సేవలను అందిస్తున్నాం. ముఖ్యంగా చిన్న పిల్లల్లో కడుపునొప్పికి సంబంధించిన సిరప్ లేక పోయిన ట్యాబ్‌లెట్లతో వైద్య సేవలను అందించే అవకాశం ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పెద్దగా మందుల కొరత సమస్య లేదు. ఉంటే వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

పనిఒత్తిడిని అధిగమిస్తూ ముందుకు సాగాలి: జిల్లా న్యాయాధికారి

ఆదిలాబాద్ టౌన్, జూలై 25(ఆంధ్రజ్యోతి): న్యాయమూర్తులు, న్యాయవాదులు నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమిస్తూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని జిల్లా న్యాయాధికారి కె.ప్రభాకర్ రావు అన్నారు. అంతర్జాతీయ న్యాయ శ్రేయో దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి కేక్ కట్ చేసి.. కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. కోర్టులో విధులు నిర్వహించే న్యాయాధికారులు, న్యాయవాదులు పని ఒత్తిడిని అధిగమించాలని అన్నారు. పరస్పర సహకారంతో విధులు నిర్వహిస్తూ.. ఉన్నత న్యాయం అందించాలన్నారు. గతేడాది ఐక్య రాజ్య సమితి వెల్ బీయింగ్ డేగా ప్రకటించిందని పేర్కొన్నారు. జిల్లా అదనపు న్యాయాధికారి శివరాం ప్రసాద్, ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయాధికారి వివేక్, సీనియర్ సివిల్ న్యాయాధికారి రాజ్యలక్ష్మీ, జూనియర్ సివిల్ న్యాయాధికారి హుస్సేన్ నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, తదితరులున్నారు.

నేడు మెగా జాబ్‌మేళా

ఇచ్చోడ, జులై 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రాయల్ గార్డెన్‌లో శనివారం నిర్వహించే మెగా జాబ్‌మేళాను నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఒక ప్రకటనలో కోరారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో బోథ్ నియోజకవర్గ చరిత్రలో తొలిసారి మహా మెగా జాబ్‌మేళా నిర్వహించబడుతుందని, ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు మేళా ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

క్షయ వ్యాధి నిర్మూలన కోసం కృషి

● జిల్లా అధికారి డాక్టర్ సుమలత

ఉట్నూర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలో క్షయ నిర్మూలన కోసం కృషి చేయడం జరుగుతుందని జిల్లా క్షయ వ్యాధి అధికారిని డాక్టర్ సుమలత అన్నారు. శుక్రవారం మండలంలోని శ్యాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నర్సాపూర్ బి బాలికల ఆశ్రమ పాఠశాలలో క్షయముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన బాలికలు 87 మందికి ఎక్స్‌రే తీశామన్నారు. అలాగే గ్రామంలో ఇంటింటా తిరిగి డ్రై నిర్వహించారు. ఇంటి పరిసరాలను ప్రతీఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడంతో పాటు నీటి నిలువ పాత్రలను శుభ్రం చేశారు. నీటి నిలువ పాత్రలను వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలని నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు వృద్ధి చెంది జ్వరాలు వస్తాయని వివరించారు. శ్యాంపూర్ వైద్యాధికారి డాక్టర్ సందీప్‌రాథోడ్, హెచ్‌ఎం ప్రకాష్, వైద్య సిబ్బంది శ్రీనవాస్, వెంకటేశ్వర్, అంబారావు, శ్రీరామరాథోడ్, వసంతరావు, ఏఎన్ఎంలు మనిత, సింధు తదితరులున్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సుమలత

ఆరోగ్య పాఠశాలతో చెడు అలవాట్లు దూరం

● ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో మొక్కలు నాటిన కలెక్టర్ రాజర్షి షా ● ఇచ్చోడ పీఏసీఎస్ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



పీఏసీఎస్ కార్యాలయంలో సిబ్బంది పనితీరును పరిశీలిస్తున్న కలెక్టర్



మెగా జాబ్ మేళాపై అధికారులకు సూచనలు చేస్తూ..

ఇచ్చోడ, జులై 25(ఆంధ్రజ్యోతి): ఆరోగ్య పాఠశాలతో విద్యార్థుల్లో ఉన్న చెడు అలవాట్లు దూరమవుతాయని, మంచి అలవాట్లతో చదువుకుని భవిష్యత్తుల్లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. శుక్రవారం మండలంలోని ముక్రా(బి) గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ బిల్లులు, ఇసుక సిమెంట్, మేస్త్రీ రెట్ల వివరాల గురించి ఆరాతీశారు. ఇందిరమ్మ నిర్మాణాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తు ఇసుక, మేస్త్రీ రెట్లను పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అడవ్ మారుతి, జడ్పీసీఈవో జితేందర్, డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుభాష్, తదితరలు పాల్గొన్నారు.

● నోటీసు బోర్డుపై ధరలు, నిల్వలు స్పష్టంగా ప్రదర్శించాలి

ఇచ్చోడ: రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాలుగు రోజులకు సరిపడా యూరియా బస్తాలను అందుబాటులో ఉండేలా చూడాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఇచ్చోడ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా నిల్వలను పరిశీలించారు. సంఘానికి సంబంధించి పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నోటీసు బోర్డుపై ఎరువుల ధరలు, నిలువలను స్పష్టంగా ప్రదర్శించాలని పీఏసీఎస్ సెక్రెటరీకి ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా రైతులకు అందుబాటులో ఉంటూ ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించాలన్నారు.

● మెగా జాబ్‌మేళాపై కలెక్టర్ సమీక్ష

ఆదిలాబాద్ టౌన్: తెలంగాణ ప్రభుత్వ టాస్క్ స్టేట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించి కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం తన చాంబర్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. జాబ్ మేళాలో దాదాపు 20 ఐటీ, నాన్ ఐటీ కంపెనీలు పాల్గొననున్నాయని, వివిధ రంగాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పది నుంచి పీజీ వరకు అర్హత కలిగిన యువతకు టెక్నికల్, నాన్ టెక్నికల్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. అభ్యర్థుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఇందులో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి పద్మభూషణ్ రావు, సీఈఓ జితేందర్ రెడ్డి, డీ.ఆర్.డీ.ఓ రవీందర్, ఉమ్మడి జిల్లా మేనేజర్ సాయి కుమార్, డీపీవో రమేష్, మునిసిపల్ కమిషనర్ సీవీయన్ రాజు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు, తదితరులు పాల్గొన్నారు.



అఖండ జ్యోతికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జోగు రామన్న

బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాలకు గుర్తింపు

● ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ● ప్రారంభమైన అఖండ జ్యోతి

తలమడుగు, జూలై 25(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే ఆలయాలకు గుర్తింపు లభించిందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కజ్జర్ల గ్రామంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు నిర్వహించే శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమాన్ని ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్నలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సద్గురువులు సూచించిన సన్మార్గంలో నడుచుకోవాలని కోరారు. భక్తిశ్రద్ధలతో నెల రోజులపాటు శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమాన్ని శబరిమాత భక్తులు కజ్జర్ల గ్రామస్థులు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. అదేవిధంగా నియోజవర్గంలోని శబరిమాత. ఫులాజి బాబా, బాజీరావు బాబా ఇతర ఆధ్యాత్మికుల ఆలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఇందులో పల్సి(బి) తండా సోను మాతాజీ జాదవ్ కిషన్, మండల కన్వీనర్ తోట వెంకటేష్, అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, మాజీ సర్పంచ్ మొట్టే వెంకటమ్మ, మాజీ మున్సిపల్ కమిషనర్ దేవారెడ్డి, జిల్లా నాయకులు కేదారేశ్వర రెడ్డి, పిడుగు అభిరామ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్, అగ్గిమల్ల గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బాల బాలికల్లో.. ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించండి

● ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా

ఉట్నూర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గిరిజన బాల బాలికల్లో ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించుటకు ఆంగ్ల ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న పీఎంఆర్సీ భవనంలో యంగ్ లీడర్స్ క్లబ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి పీవో మాట్లాడారు. ప్రతీ విద్యార్థి ఆంగ్లభాషలో అనర్గళంగా మాట్లాడడం, చదివే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు భాషా నైపుణ్యాన్ని వృద్ధి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధను చూపించి ఆంగ్ల భాషపై తర్ఫీదులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ జగన్, భారత్‌దేకో డైరెక్టర్ రోమీల, అంబాజీ, డాక్టర్లు, వాలంటీర్లు, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లలో పని చేస్తున్న ఆశ్రమ ఉన్నత పాఠశాల అంగ్ల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కార్డులు ఉండాల్సిందే : తహసీల్దార్

నార్నూర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండాలని తహసీల్దార్ జాడి రజాలింగు అన్నారు. శుక్రవారం మండలంలోని భీంపూర్ కొలంగూడ గ్రామాన్ని తహసీల్దార్ సందర్శించారు. దీనిలో భాగంగా అక్కడ ఉన్న ఆదివాసీ కొలాం ప్రజలతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. కార్డు లేని వారి వివరాలు సేకరించారు. వారికి బర్త్ సర్టిఫికెట్ అందించి.. త్వరలోనే ఆధార్ కార్డు జారీ చేస్తామని పేర్కొన్నారు. వారి వెంట ఆర్ఐ సురేందర్, ఏసీఆర్పీ రాజేష్ బాబు, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య

నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్

● జాబ్ మేళాలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

ఉట్నూర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): కేసీఆర్ గత పదేళ్ల పాలనలో ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని జేసీఎస్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం తీరు నిరుద్యోగుల పాలిటి శాపంగా మారిందని ఆరోపించారు. విసిగిపోయిన ప్రజలు తెలంగాణ రాష్ట్ర సమితికి అధికారం ఇవ్వకుండా కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారన్నారు. ప్రజాపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారం చేపట్టిన వెంటనే 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు నిరుద్యోగులకు ఇచ్చారన్నా రు. జాబ్‌మేళా ఏర్పాటుకు కృషి చేసిన ఆత్రం సుగుణ ఈ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్న గొప్ప ఆశయంతో జాతీయ అంతర్జాతీయ కంపెనీల ద్వారా ప్రతినిధులను ఆహ్వానించడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్న నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు జాబ్ మేళాలకు దూర ప్రాంతాలకు వెళ్లలేరని భావించి ఇందిరా ఫెలోషిప్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆస్మాతో తెలపడంతో జాబ్‌మేళా ఏర్పాటుకు సహకరించారన్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్ ఆస్మా మాట్లాడుతూ ఈ జాబ్ మేళా ద్వారా వెయ్యి మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కానీ ఉద్యోగాలు హైదరాబాద్‌లో ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో నాయకులు అజ్మీర శ్యాంనాయక్, బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, అశ్విన్‌రెడ్డి, ఇచ్చోడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుమ్ర కోటేశ్, ప్రతిభ, కనక వెంకటేశ్వర్‌రావు, కాంబ్లె ప్రజ్ఞశీల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార శాఖ ఏపీవోగా సంపత్‌కుమార్

ఉట్నూర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ ఐటీడీఏ ప్రచార శాఖ ఇన్‌చార్జీ సహాయ ప్రాజెక్టు అధికారిగా సంపత్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తాను ఒకలిసి పూలబొకే అందించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలిసే విధంగా కృషి చేయాలని పీవో సంపత్‌కుమార్‌ను ఆదేశించారు.

దోస్త్ స్పెషల్ ఫేజ్‌తో ప్రవేశాలు

ఆదిలాబాద్ టౌన్, జూలై 25(ఆంధ్రజ్యోతి): డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే మూడు విడతలలో ప్రవేశాలు పూర్తి కాగా.. తాజాగా స్పెషల్ ఫేజ్ షెడ్యూల్ ను విడుదల చేసిన నేపథ్యంలో ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జే.సంగీత మీడియాతో వివరాలు వెల్లడించారు. జిల్లాలోని ఉట్నూర్, ఇచ్చోడ, ఆదిలాబాద్ ఆర్ట్స్, సైన్స్ నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోర్సులు ఉన్నాయని, విద్యార్థులు తమకు నచ్చిన కోర్సులు ఎంచుకొని అడ్మిషన్ పొందాలని సూచించారు. జూలై 25నుంచి ఆన్ లైన్ రిజిస్ట్రేషన్‌లకు అవకాశం కల్పించగా.. గడువు 31వ తేదీతో పూర్తవుతుందన్నారు. ఈ ఫేజ్ కింద రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు జూలై 25 నుంచి వెబ్ ఆప్షన్‌లు ఎంచుకోవచ్చని, ఆగస్టు 3వ తేదీన సీట్లు కేటాయింపు ఉంటుందని తెలిపారు. ప్రత్యేక విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 3 నుంచి ఆన్ లైన్ రిపోర్టింగ్ చేయాలన్నారు. కాలేజీలో ఆగష్టు నాల్గవ తేదీ నుంచి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని, ఆన్ లైన్ రిపోర్టింగ్ కు, సెల్ఫ్ రిపోర్టింగ్‌కు ఆరవ తేదీ చివరి దని వివరించారు. దోస్త్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ లో పాల్గొనేందుకు రూ.400 చెల్లించాల్సి ఉంటుందన్నారు.

మద్యం దుకాణాల ఏర్పాటుకు గ్రామసభలు

ఉట్నూర్,జూలై25 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్‌ఆదేశాల మేరకు నూతన మద్యం పాలసీ విధానం పై మండలంలోని గ్రామాలలో వైన్స్‌షాపుల ఏర్పాటుకు గ్రామసభలు నిర్వహించినట్లు ఐటీడీఏ పీవీటీజీ ఏపీవో మేస్రం అన్నారు. శుక్రవారం మండలంలోని ఉట్నూర్, లింగోజితండా, లక్కారం,హర్కాపూర్ గ్రామాలలో సభ్యుల అభిప్రాయాలు తీర్మానాలు చేశామన్నారు. కార్యక్రమంలో ఏటీడీఓ క్రాంతికుమార్, ఉట్నూర్ మండల పంచాయతీ అధికారి సుదర్శన్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ రూప్‌సింగ్, ఎస్సై కృష్ణకుమార్, సర్కిల్, ప్రసాద్, జిల్లా కో ఆర్డినేటర్ అర్కవసంతరావులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు అవగాహన

ఉట్నూర్, జూలై25 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో వేధింపులకు గురవుతున్నారని, మహిళాచట్టాలపై ప్రతి మహిళా అవగాహన పెంచుకోవాలని ఉట్నూర్ సీడీపీవో ఉమాదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ఆదివాసీ మహిళల సంక్షేమం కోసం యాక్షన్ ఎయిడ్ ఆధ్వర్యంలో చట్టం పై అవగాహన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలిసా పారాయణం

జైనథ్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): జైనథ్ మండలంలోని దీపాయిగూడ శ్రీరామ మందిరంలో శ్రావణమాసం పురస్కరించుకుని శుక్రవారం హనుమాన్ చాలిసా పారాయణాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలిసా పారాయాణాన్ని 108 సార్లు భజన మేళాలతో పఠించారు. కార్యక్రమంలో కార్య నిర్వాహకులు లోకసౌజన్య కరుణాకర్‌రెడ్డి, నాగభూషణం పాల్గొన్నారు.

పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యం

● డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్



మెడికల్ క్యాంప్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

నేరడిగొండ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తగిన జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ సూచించారు. నేరడిగొండ మండలంలోని కుప్టి గ్రామంలో నిర్వహిస్తున్న రాపిడ్ ఫీవర్ సర్వే మెడికల్ క్యాంప్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక మలేరియా కేసు నమోదు కావడంతో గ్రామంలో ఆయన పరిశీలించారు. మలేరియా పాజిటివ్ వచ్చిన వారి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. వైద్య సిబ్బందితో కలిసి డోర్ టు డోర్ సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులను పరిశీలించి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంవో డాక్టర్ శ్రీధర్, జిల్లా వీడీబీ కన్సల్టెంట్ సభా, హెచ్‌ఈవో పవార్ రవీందర్, హెల్త్ సూపర్ వైజర్ సంతోష్, అనిల్, ఉదయ్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలి

నార్నూర్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : విద్యతో పాటు విద్యార్థులకు మంచి భోజనం అందించాలని నార్నూర్ ఎంపీడీఓ గంగాసింగ్ రాథోడ్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఏకలవ్య కళాశాలను సందర్శించి విద్యార్థులు తినే ఆహారాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడిన ఏమైనా సమస్యలున్నచో మా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు.

యువకుడి ఆత్మహత్య

బజార్‌హత్నూర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేగాం గ్రామానికి చెందిన తీగల నిఖిల్(22) ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై సంజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... తీగల శ్రీనివాస్‌లక్ష్మిల కుమారుడు తీగల నిఖిల్ బోథ్ మండలానికి చెందిన యువతిని ప్రేమించాడు. అయితే ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో మనస్థాపం చెంది ఈ నెల 20వ తేదీన రాత్రి తన ఇంటి వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు నిఖిల్‌ని ఆదిలాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి అడ్మిట్ చేశారు. చికిత్స పొందుతు గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుని తండ్రి తీగల శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

ఆదిలాబాద్ టౌన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : రైలు పట్టాలపై యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అర్ధరాత్రి పట్టణంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసు ఇన్‌చార్జి ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఖుర్షీద్ నగర్ కు చెందిన 26 సంవత్సరాల బాలేరావు కపిల్ కు నాలుగేళ్ల క్రితం వివాహం జరగగా... గతేడాది భార్యకు విడాకులు ఇచ్చి మద్యానికి బానిసయ్యాడు. ఇదే క్రమంలో గురువారం కుటుంబీకులు మందలించడంతో మనస్తాపానికి గురై.. ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. అర్ధరాత్రి 12.15 గంటలకు పూర్ణ నుంచి ఆదిలాబాద్‌కు వచ్చే రైలు ఎదురుగా వెళ్లి ఆర్డీఓ కార్యాలయం ఎదుట గల రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

రిమ్స్ ఆవరణలో బైక్ చోరీ

ఆదిలాబాద్ టౌన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో పార్క్‌చేసిన ఓ బైక్ చోరీకి గురైంది. ఇంద్రవెల్లి మండలం శివాజీనగర్‌కు చెందిన టెక్లే కృష్ణ తన స్నేహితుడైన గైక్వాడ్ కృష్ణకు ఆస్పత్రి పనినిమిత్తం తన ద్విచక్రవాహనాన్ని ఇచ్చాడు. రాత్రి రిమ్స్ ఆవరణలో బైక్ ను పార్క్ చేయగా... ఉదయం వచ్చి చూసే సరికి లేకపోవడంతో చోరీకి గురైందని గుర్తించి టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉజ్బెకిస్తాన్‌లో ఒకరి మృతి

దస్తురాబాద్, జూలై 25 (ఆంధ్రజ్యోతిఇ) :ఉజ్బెకిస్తాన్ దేశం వెళ్లి అక్కడ ఒక టూరిస్ట్ హాస్టల్ వద్ద పని చేస్తున్న సురేశ్ మృతిచెందాడు. మండలంలోని మున్యాల్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపెద్దూర్ గ్రామానికి చెందిన ఎస్. సురేష్(35) ఈ నెల 21న సోమవారం అకస్మాత్తుగా వచ్చిన గుండెపోటు వల్ల ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ నియమిత ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ మెంబర్ స్వదేశ్ పరికిపండ్ల శుక్రవారం మృతుడి కుటుంబాన్ని కలిశారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైరం చెప్పి కుటుంబానికి ప్రభుత్వం తరఫున భరోసా కల్పించారు. కార్యక్రమంలో పడాల నరేష్, రాకేష్, గ్రామ పెద్దలు ఉన్నారు.

మినీ గూడ్స్ వ్యాన్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

దిలావర్‌పూర్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ - భైంసా జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. భైంసా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ముందు వెళ్తున్న మారుతి సుజకి క్యారీ వ్యాన్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అయితే బస్సులో ఎక్కువ మంది ప్రయాణికులు లేకపోవడంతో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. అయితే వ్యాన్ డ్రైవర్ చేతికి గాయమైంది. బస్సు ముందుభాగం దెబ్బతింది. ఈ ప్రమాదంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. వెంటనే స్థానిక పోలీసులు రోడ్డుమధ్యలో ఉన్న బస్సును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. బస్సుడ్రైవర్ నిర్లక్ష్యంతో వేగంగా బస్సును నడపడమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. ఏఎస్సై లక్ష్మీనారాయణ కేసు నమోదు చేశారు.

స్వలాభం కోసం ఆరోపిస్తే ఉపేక్షించం

● మాజీ ఎంపీ సోయం బాపూరావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ

ఆదిలాబాద్ టౌన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): స్వలాభం కోసం ఆరోపిస్తే ఉపేక్షించమని మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని పలు విషయాలను వెల్లడించారు. గతంలో గల్లీ నుంచి ఢిల్లీ స్థాయికి తుడుం దెబ్బను తీసుకెళ్లామని, ప్రస్తుత నేతల తీరుతో సంఘం పూర్తిగా విశ్వాసం కోల్పోయిందని ఆక్షేపించారు. కొందరు నేతలు డబ్బులు తీసుకుని తనపై ఆరోపణలు చేశారని ఆరోపించారు. ప్రజలంతా నూతన నాయకత్వం కోరడంతో రాజ్ గోండ్ సేవా సమితిలో చేరడం జరిగిందన్న ఆయన... ఈనెల 27న రాష్ట్ర అధ్యక్షులుగా తాను ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో చేపట్టనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాజ్ గోండ్ సేవా సమితి ద్వార చేపట్టిన ఉద్యమాలు, కాంగ్రెస్ జిల్లా నేతల చొరవతో జీఓ 49 రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుందన్నారు. బీజేపీ నేతలు సైతం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి టైగర్ కారిడార్ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చూడాలన్నారు. రాజకీయ స్వలాభం కోసం బీ.ఆర్.ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

నాయకత్వ బాధ్యతలు గొప్పవి

నార్నూర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): మనిషి జీవన విధానంలో నాయకత్వ బాధ్యతలు చాలా గొప్పవి వాటిని సక్రమంగా నిర్వహించాలని, అవసరం ఎంతైనా ఉంటుందని ఝరి ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాథోడ్ రవీందర్ అన్నారు. ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు శుక్రవారం స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్, హౌస్ కెప్టెన్, హౌస్ వైస్ కెప్టెన్ ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ సోము, మాజీ సర్పంచ్ కోడప, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కలే జీవన ఆధారం

భీంపూర్ , జూలై 25 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి సమీక్షించాలని, జీవరాశికి పచ్చని చెట్లే జీవనాధరం అని భీంపూర్ ప్రత్యేక అధికారి కిషన్ అన్నారు. ఆయన శుక్రవారం ఎంపీడీవో గోపాల కృష్ణారెడ్డి, ఎంఈవో శ్యామ్‌సుందర్‌తో కలిసి పిప్పల్‌కోటి జడ్పీఎస్‌లో వన మహోత్సవం నిర్వహించారు. అనంతరం ఫ్రై డే డ్రైడే నిర్వహించారు. అనంతరం పోషణపై చర్చ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సతీష్, ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి, మధుసూధన్, వెంకటమ్మ, సునీత, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, ఈజీఎస్ టీఏ సునీత తదితరులు పాల్గొన్నారు.

అధ్యాత్మికంతోనే మనిషికి మానసిక ప్రశాంతత

● ఎక్సైజ్ శాఖ డిప్యూటీకమిషనర్ కె.రఘురామ్

తలమడుగు , జూలై 25 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక మార్గంతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె. రఘురాం అన్నారు. శుక్రవారం మండలంలోని బరంపూర్ కొండపై స్వయంబుగా వెలసిన శ్రీ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలకు వెళ్లకుండా ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలని కోరారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కమిషనర్ సన్మానించారు. ఇందులో ఆలయ కమిటీ అధ్యక్షులు కేదారేశ్వర రెడ్డి, పూజారి స్వస్తిక్ స్వామి, సీఐ విజయేందర్, ఇతర ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోల్డ్ స్టోరేజ్ నిర్మించాలని వ్యవసాయ శాఖ మంత్రికి వినతి



మంత్రికి చిత్రపటాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ టౌన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుతో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలో కోల్డ్ స్టోరేజ్ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని కోరారు. అనంతరం నూలి పోగులతో చేసిన చిత్రపటాన్ని మంత్రికి అందజేశారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

సారంగాపూర్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో గల ప్రజలకు వర్షాకాలంలో ప్రబలే డెంగ్యూ మలేరియా వంటటి అంటు వ్యాధుల బారిన పడకుండా ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు ఎంపీవో అజిఖాన్‌లతో పాటు వైద్య సిబ్బందిలు అవగాహన కల్పించారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గల బస్టాండ్ సమీపంలో నిర్మల్ స్వర్ణ రహదారిపై వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శిలు మానవహారంగా ఏర్పడ్డారు. అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే అంటు వ్యాధుల బారిన పడతారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వర్షాకాలంలో సంభవించే అంటు వ్యాధులు సోకకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్‌గౌడ్‌లతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణకు జాగ్రత్తలు పాటించాలి

కడెం, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలం నేపథ్యంలో కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తప్పక పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ వైద్యుడు శివ కుమార్ సూచించారు. డ్రై డే, ఫ్రైడేలో భాగంగా మండల అధికారులు, వీవోఏలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాలతో కలతిసి కడెంలో డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఇంటింటికి తిరుగుతూ దోమలు వృద్ధి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కడెం తహసీల్దార్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో, ఎంపీవో, సీసీలు స్వామి, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

కడెంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ అవగాహన సదస్సు

కడెం, జూలై 25(ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తప్పక పాటించాలని ఎన్‌డీఆర్‌ఎఫ్ టీమ్ కమాండర్ అమర్ ప్రతాప్ సింగ్ సూచించారు. శుక్రవారం కడెం మండలం కన్నాపూర్ గ్రామంలో, కడెం మండల కేంద్రంలో మండల అధికారులతో కలిసి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటి నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో, తీవ్ర గాయాలైన వారిని ఎలా రక్షించాలో ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు వివరించి, అవగాహన కల్పించారు. వివిధ విపత్తులలో తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల ప్రజలకు తప్పక అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు వినీత్ కుమార్, నవీన్, సందీప్, ఎమ్మార్వో ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, ఎంపీవో కవిరాజ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్‌రూమ్ లబ్ధిదారుల ఎంపికపై విచారణ

ఖానాపూర్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై శుక్రవారం అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా నిర్మల్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలు కాలనీలో తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఇళ్లు పొందిన పలువురి నుంచి వివరాలను సేకరించారు.అనర్హులకు ఇళ్లను కేటాయించారని కొంతమంది జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ విచారణ చేపట్టినట్లు డిప్యూటీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

బీసీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

తలమడుగు, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం తహసీల్దార్ రాజమోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలన్నారు. ముఖ్యంగా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా మెను ప్రకారం భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. వసతి గృహంలో కిటికీలకు రంధ్రాలు పడ్డాయని, వాటి నుంచి దోమలు వ్యాప్తి చెంది అవకాశముందని వాటిని మరమ్మతు చేయించాలన్నారు. విద్యార్థుల సామాన్య వృద్ధ చేయకుండా కష్టపడి చదువుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, బీసీ హాస్టల్ వార్డెన్ నర్సింలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

తలమడుగు , జూలై 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గిరిజన అభివృద్ధి సంస్థ ఉమ్రి ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన సదస్సును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు అరుణ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే గ్రామ పరిపాలనపై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికలపై అవగాహన నిర్వహించి ఓటు హక్కు విలువపై అవగాహన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఎన్నికలు ఓటు హక్కు ద్వారా నిర్వహించి అధ్యక్ష ఉపాధ్యక్షులను ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు .ఇందులో ప్రధానోపాధ్యాయులు అరుణ, వార్డెన్ రామన్. సిఆర్‌టీలు దిగంబర్, సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ప్రొఫెసర్‌కు సన్మానం

నిర్మల్ రూరల్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పని చేస్తున్న డాక్టర్ దరహాస ఇటీవల అసోసియేట్ ప్రొఫెసర్ నుంచి ప్రొఫెసర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ వి. శోభ సత్యనారాయణ గౌడ్ శుక్రవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ధర్మాజీ శ్రీనివాస్, గురు ప్రసాద్ రెడ్డి, ప్రేమ్‌నాథరావు, తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు జీవనభృతి ఇవ్వాలి

● టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రాజన్న

నిర్మల్ రూరల్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : బీడీ కార్మికులకు జీవన భృతి మంజూరు చేయాలని టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. రాజన్న అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన టీయూసీఐ జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 31న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం. బక్కన్న, రామ్‌లక్ష్మణ్, ఎస్. గంగన్న, కే. లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నిర్మల్ రూరల్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు భూక్యా రమేష్ అన్నారు. ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... పెండింగ్ బిల్లులు, పెండింగ్ వేతనాలు అకౌంట్‌లో జమ చేయాలని లేని పక్షంలో ఈ నెల 30వ తేదీ నుండి రిలే నిరాహార దీక్ష చేస్తామని వంటలు చేయము, చేయనీయమని తెలిపారు. ఈ కుబేర్‌ను వెంటనే రద్దు చేసి డైరెక్ట్ కార్మికుల అకౌంట్‌లో డబ్బులు వేసే విధానం రావాలని, సమాన పనికి సమాన వేతనం అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం జరిగిందని, ఇస్తామన్న నెలసరి వేతనం రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎస్ఎన్ రెడ్డి, మధ్యాహ్న భోజన కార్మికులు మొనవ్వ, చిట్యాల లక్ష్మీ, ఉమా, ఫర్హానా, గంగవ్వ, సంపవి, లక్ష్మీ, మండల నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై వర్క్ షాప్

సోన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : సోన్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రబారి జమాల్, మండల కన్వీనర్ సరికెల గంగన్న, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సాగర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మోత్కుపల్లి నరేష్, మండల ప్రధాన కార్యదర్శులు సంతోష్, సవీన్, మండల ఉపాధ్యక్షులు బోనగిరి గంగయ్య, పెసరి గణేష్, ఎలుగు విజయ, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు గంగారెడ్డి, సీనియర్ నాయకులు మేకల అశోక్, నాగయ్య, గడ్డం నర్సయ్య. మేకల మల్లేష్, శ్రీనివాస్, నర్సయ్య, పోశెట్టి, రాజేశ్వర్, ముత్యం రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బర్మ నర్సయ్య, రాము, వెంకట నర్సయ్య, గణేష్, రాజు, సత్యం, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఖానాపూర్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాన్ని కొనసాగిస్తామని ఆ యూనియన్ ఖానాపూర్ మండల అధ్యక్షురాలు లక్ష్మీ తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఖానాపూర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ... ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు పాఠశాలలు వంటలను నిలిపి వేసి నిరసన తెలియజేస్తామన్నారు. 28వ తేదీన కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నాకు మధ్యాహ్న భోజన కార్మికులతో తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. వచ్చే నెల ఆరవ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ రెండు కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ మండల నాయకులు మంజుల, లక్ష్మీ, సత్యవ్వ, లింగవ్వ, రాజేశ్వరి, మంగ, పద్మ, తదితరులున్నారు.

ఆస్పత్రుల్లో మందుల్లేవ్..

(5వ పేజీ తరువాయి...)

మందుల కొరత ఉన్న అన్ని సక్రమంగానే ఉన్నాయంటూ వైద్యులు చెప్పడం పలు అనుమానాలకు తావిస్తుంది.

ఆ మందులు లేవట!!

సీజనల్ వ్యాధుల ముప్పుతో అనారోగ్యభారీన పడుతున్న రోగులు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. గతనెల రోజులుగా అన్ని ఆసుపత్రుల్లో ఓపీ, ఇన్‌పేషెంట్ల సంఖ్య భారీగా పెరుగుతుంది. అత్యవసరంలో చిన్నపాటి వ్యాధులకు అందిం చే మందుల కొరతనే ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా ఉట్నూర్ ఆసుపత్రిలో పెంటాప్ ప్రజ్వల్ ఇంజెక్షన్ (గ్యాస్ ప్రాబ్లమ్‌తో బాధపడేవారికి ఇచ్చే మందు), డైనోప్రాస్టజల్ (ప్రసవాల సమయంలో వైద్యులు వాడేది), డైక్లోమెన్ ఇంజక్షన్ (కడుపునొప్పికి), చక్రోమైసిస్ ట్యాబ్‌లెట్ (విరోచనాల కంట్రోల్ కోసం), మెట్రోజిల్ సిరప్ (చిన్న పిల్లలకు కడుపునొప్పిని తగ్గించేందుకు ఇచ్చే మందు), ఇచ్చోడ ఆసుపత్రి పరిధిలో మెట్రోజిల్ సిరప్ (చిన్న పిల్లల కడుపునొప్పికి), సిట్రిజన్ (చిన్న పిల్లల్లో జలుబును తగ్గించేందుకు వాడేమందు), తలమడుగు ఆసుపత్రి పరిధిలో డైనోప్రాస్టజల్ (ప్రసవాల సమయంలో వైద్యులు వాడేది) మరికొన్ని ఆసుపత్రుల్లో అత్యవసర సమయంలో వాడే మందులు అందుబాటులో లేవని తెలుస్తుంది.

వాహనాల తనిఖీ

ఆదిలాబాద్ టౌన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా పోలిసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నియమాలు ఉల్లంఘిస్తున్న వాహనదారులకు చలాన్‌లు విధిస్తున్నారు. పట్టణంలోని తెలంగాణ తల్లి కూడలి, కలెక్టర్ చౌక్ తదితర ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీ చేపడుతున్నారు. ముఖ్యంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలను స్టేషన్‌కు తరలించి అప్పటికపుడు నంబర్ ప్లేట్లు బిగించేలా చర్యలు తీసుకుంటున్నారు. వాహనాలను సంబంధించిన సరైన ధ్రువపత్రాలు, ఇన్సురన్సు లేకపోతే చలనాలు విధించడంతో పాటు వాహనదారులు నిబంధనలు పాటించేలా అవగాహన కల్పిస్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ఆదిలాబాద్ టౌన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలకు బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు సంసిద్ధంగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటింటికి తిరుగుతూ గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని మాజీమంత్రి జోగురామన్న సూచించారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక సంస్థలపై అభిప్రాయాలను సేకరించి శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, నేతలు మెట్టు ప్రహ్లాద్, గోవర్ధన్, గండ్రత్ రమేష్, సేవ్వ జగదీష్, రాజన్న, దేవదాస్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

ఆదిలాబాద్ టౌన్, జూలై 25(ఆంధ్రజ్యోతి) : జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మల్లెపూల నర్సయ్యను తలమడుగు మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కల్యాణం రాజేశ్వర్ తదితరులు ఆయనను సత్కరించారు. శాలువా, పుష్పగుచ్ఛలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం దీర్ఘకాలికంగా , బొల్లారపు పని చేసినందుకు ఆయన సేవలను గుర్తించడం పట్ల అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాబన్న, నారాయణ పాల్గొన్నారు

సీఆర్‌టీ నోటిఫికేషన్‌ని పకడ్బందీగా నిర్వహించాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నేరడిగొండ , జూలై 25 (ఆంధ్రజ్యోతి): సీఆర్‌టీ నోటిఫికేషన్ పకడ్బందీగా నిర్వహించాలని ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు మహేందర్ జాదవ్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏపిఓ ఖుష్బు గుప్తాకు సి ఆర్ టి మెరిట్ ప్రకారం కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మెరిట్ కాకుండా కుల మత బేధాలు చూసి సిఆర్ టి భర్తీ చేయవద్దని అన్నారు. ఒకవేళ ఇచ్చినట్టు తెలిస్తే కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని అన్నారు. గతంలో ఇచ్చిన సిఆర్‌టిల నియామకాలు కూడా కులమత బేధాలు చూసి ఇచ్చినట్టుగా సమాచారం ఉందన్నారు. దయచేసి అలా చేస్తే ఊరుకోము అని అన్నారు. ఎవరైతే మెరిట్ ప్రకారం ఉన్న వాళ్ళకి సిఆర్టి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయన వెంట ఆసిఫాబాద్ జిల్లా లైవ్ అధ్యక్షులు బానోత్ రవీందర్, బోథ్ నియోజవర్గం ఇంచార్జి ప్రవీణ్ జాదవ్ పాల్గొన్నారు.

పాఠశాలకు నిధులు మంజూరు చేయండి

నేరడిగొండ , జూలై 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిస్తాపూర్ పాఠశాలకు నిధులు మంజూరు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూర్ సింగ్ , పాఠశాల సిబ్బంది శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో పాఠశాల అభివృద్ధి కోసం నిధులు మంజురు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ అనిల్ అన్న యువ సైన్యం అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, ఆడే కైలాష్, వసంత రావ్ జాదవ్, సవాయి రామ్ ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కేసులు

ఇంద్రవెల్లి, జూలై 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలో పెద్ద మార్కెట్‌గా పేరున్న ఇంద్రవెల్లి మండల కేంద్రంలో దుకాణాలు నడిపే వ్యాపారులతో పాటు ఆటోలు, జీబులు నడిపే వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదని ఉట్నూరు సీఐ మడావి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్‌లు, దుకాణాల యజమానులనుద్దేశించి సీఐ మాట్లాడుతూ మండల కేంద్రంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని అన్నారు. అనంతరం కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయాన్ని సందర్శించారు. నాగుల పంచమి పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసే పోలీసు బందోబస్తును పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై సాయన్న, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్‌రావు పాల్గొన్నారు.

ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోండి

నేరడిగొండ, జూలై 25(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని టీజీ ఎన్పీడీసీఎల్ సిజేఆర్ఎఫ్ టు చైర్ పర్సన్ ఎరుకల నారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ, ఇచ్చోడ, బోథ్, బజార్హత్నూర్ మండలాల విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కారం కోసం అధికారులకు విన్నవించుకున్నారు. 56 దరఖాస్తులు రాగా 20 దరఖాస్తులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వర్షాకాలంలో విద్యుత్ పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. మెంబర్ టెక్నికల్ సలేంద్ర నారాయణ, మేంబర్ ఫైనాన్స్ లకవత్ కిషన్, ఫోర్త్ మెంబర్ మల్లీ పల్లి రాజా గౌడ్, సిఈ జవహర్ చౌహన్, విద్యుత్ శాఖ అధికారులు ఈదన్న, లక్ష్మణ్, నాగేంద్ర ప్రసాద్, రాజు, శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

ఫెన్సింగ్ ఏర్పాటుపై తహసీల్దార్‌కు ఫిర్యాదు



ఏర్పాటు చేసిన ఫెన్సింగ్

తాంసి, జూలై 25 (ఆంధ్రజ్యోతి): తాంసి మండల కేంద్రంలోని కేజీబీవీ ముందు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ తొలగించాలని స్థానిక యువత డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ విషయంపై యువకులు తాంసి తహసీల్దార్ లక్ష్మీకి వినతి పత్రం సమర్పించారు. మండలంలోని క్రీడా పోటీలు అదే క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తారని, దీంతో క్రీడల సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని తహసీల్దార్‌కు తెలిపారు. స్పందించిన తహసీల్దార్ పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు.

మూలన పడ్డ ఫాగింగ్ యంత్రాలు

● దోమల నివారణ గాలికి


మూలన పడివున్న ఫాగింగ్ యంత్రం

కుబీర్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : దోమలు, ఈగలతో గ్రామాలు బేజరవుతున్నాయి. పల్లెల్లో అక్కడక్కడ టైఫాయిడ్ కేసులు, జ్వరాలు వెలుగు చూస్తున్నాయి. ఇలాంటి సమయంలో ముందస్తు చర్యలు తీసుకుంటే వ్యాధులను అరికట్టవచ్చు. గ్రామాలను శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రజలతో పాటు ప్రభుత్వం పై ఉంది. ప్రస్తుతం గ్రామాల్లో పాలక వర్గాలులేక పోవడంతో ఆ లోటు కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య వ్యవస్థ మెరుగుపరిచి పరిశుభ్రంగా ఉంచాలి. దోమల నివారణకు నెలకు రెండు సార్లు ఫాగింగ్ చేయాల్సిన అవసరం ఉంది. మండలంలోని పెద్ద గ్రామపంచాయతీల్లోనే ఫాగింగ్ చేవారు. మిగత జీపీల్లో యంత్రాలు లేక, ఉన్న చెడిపోవడంతో మూలకు పడేశారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గతంతో కొన్ని పంచాయతీలు ఫాగింగ్ యంత్రాలను కొనుగోలు చేశాయి. పెద్ద పంచాయతీలు రూ. 35వేలు, చిన్నవి రూ. 15వేలు నుంచి రూ. 20వేల వరకు ఖర్చు చేవారు.

● వర్షాకాలంలో అప్రమత్తత అవసరం..

వర్షాకాలంలో నెలకు రెండు సార్లు ఫాగింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. పెద్ద పంచాయతీల్లో ఒక్కో వార్డుకు ఒక్కో రోజు చొప్పున ఫాగింగ్ నిర్వహించేవారు. చాలా పంచాయతీల్లో యంత్రాలు వాడడం ఆపేశారు.

● పంచాయతీ కార్యదర్శులపైనే భారం

మేజర్ పంచాయతీలకు ఫాగింగ్ చేయడానికి వాడే రసాయనాలు, ఇంధనం కోసం సుమారు రూ. 3వేల వరకు ఖర్చవుతోంది. గతంలో సర్పంచుల జేబుల నుండి డబ్బులు పెట్టుకొని ఫాగింగ్ ప్రక్రియ కొనసాగించేవారు. ప్రస్తుతం పాలక వర్గం లేక పోవడంతో బాధ్యతల అంతా పంచాయతీ కార్యదర్శులపై పడింది. ఫాగింగ్ ప్రక్రియ చేయిద్దామన్న పంచాయతీల్లో డబ్బులు లేవు. దీంతో గ్రామాల్లో దోమలు విజృంభిస్తున్నాయి. ఇప్పటికైనా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పచ్చందనమే.. పచ్చదనమే

ఫొటో న్యూస్

సాధారణంగా చెట్టుపై విరబూసిన పువ్వులు ఎంతో ఆకర్షణీయం, అందంగా కనిపిస్తాయి. కాని నేలరాలిన అదే అందంతో పువ్వులు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఆదిలాబాద్ జడ్పీ కార్యాలయంలోని క్యాంటిన్ వద్ద ఉన్న ఓ పూలవృక్షం పువ్వులను నేలరాల్చడంతో ఆ వృక్షం కింద ఉన్న నేలంతా పసుపు వర్ణంతో మారిపోయి చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నా దృశ్యాలే ఇవి.

● (ఆదిలాబాద్, ఆంధ్రజ్యోతి)




పసుపు వర్ణంతో కనిపిస్తున్న పూలు

రైతులు అధైర్య పడొద్దు ..
నిర్మల్‌లోనే ఆయిల్‌పామ్ పరిశ్రమ నిర్మిస్తాం

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన డీసీసీ అధ్యక్షుడు

నిర్మల్ టౌన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులు ఎలాంటి అధైర్యం పడవద్దని, జిల్లాలోనే పరిశ్రమ నిర్మాణం చేపడతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు ఆయనను హైదరాబాద్‌లోని సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నిర్మల్ జిల్లాలో ఆయిల్‌పామ్ పంటను రైతులు అధిక మొత్తంలో సాగు చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సోన్ మండలం పాక్‌పట్ల గ్రామ సమీపంలో పరిశ్రమ నిర్మాణానికి 40 ఎకరాల భూ సేకరణ జరిగిందని, పరిశ్రమను ఇతర జిల్లాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా నిర్మల్ జిల్లాలోనే పరిశ్రమ ఏర్పాటు అయ్యేలా చూడాలని విన్నవించారు. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ ఈటెల శ్రీనివాస్ తదితరులున్నారు.

పుస్తకాలను చదివి
నైపుణ్యం పెంచుకోవాలి

● నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు

నిర్మల్ రూరల్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): పుస్తకాలను పఠనం చేసి పఠనా నైపుణ్యం పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు అన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు అర్బన్‌లోని మంజులాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల లైబ్రరీ పీరియడ్‌ను పరిశీలించారు. విద్యార్థులు లైబ్రరీ పీరియడ్‌ను సద్వినియోగం చేసుకుని, పుస్తకాలను పఠనం చేసి పఠనా నైపుణ్యం పెంచుకోవాలన్నారు. అదేవిధంగా ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలను సంబంధించి తరగతిని పరిశీలించి, విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు కలుగజేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్, ఉపాధ్యాయులు పరమేశ్వర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ.. అవస్థల బడి


మహదు గూడ అంగన్వాడి కేంద్రంలో నిలుచుని ఉన్న విద్యార్థులు

బోథ్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన మహదుగూడలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌లో వర్షపు నీరు లీకేజీ కావడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో మారుమూల గ్రామాల్లో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలకు సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు పాఠశాలలో 15 మంది విద్యార్థులతో పాటు ఇద్దరు బాలింతలు, నలుగురు గర్భవతులు అంగన్‌వాడీ ద్వారా సేవలు పొందుతున్నారు. వర్షం వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి అధికారులు నూతన అంగన్‌వాడి భవనాన్ని నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Adilabad branch, agreed to accord loan to Borrower & Property holder : Sri. UDARI PRAVEEN S/o RAMESH. R/o H.NO: 7-7-44/4, Vidyanagar, Mandal & Dist : Adilabad. R/o, by mortgage of the schedule property mentioned below. The above prospective loanee agreed to create first charge against property mentioned below in favour of my client company. If any person having any title, claim, or objection of what so ever nature may put forth their claims before me within 7 days of this notice. The objection raised afterwards shall be deemed to be "Waived" and not binding on my claim company and my client shall proceed further for according above loan.

SCHEDULE

Plot No.175 Measuring 1488.00 Sq fts = 165.3 Sq Yards = 138.23 Sq Miters, in Sy No. 21/5 & 21/6. Situated at Revenue Village Khanapur, Mandal & District Adilabad. Within the limits of Municipality Adilabad Within the jurisdiction of District, Sub-District and Registration District Adilabad.

Bounded by

East: Boundary of Air Field, **West**: 30' Wide Road, **North**: Plot No.176, **South**: 40' Wide Road

Sd/- BIPIN KUMAR PATEL Advocate, Adilabad. Cell: 9440005500

పట్ట పగలే
వెలుగుతున్న వీధి దీపాలు


పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

ఆదిలాబాద్ టౌన్, జూలై 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తిర్పెల్లి నుంచి బస్టాండ్ వరకు పాత జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేసి ప్రజలకు రాత్రి వేళ ప్రయాణాలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నారు. అయితే పట్టపగలు కూడా వీధి దీపాలు వెలుగుతూ కనిపించడం మాత్రం విమర్శల కు తావిస్తోంది. దారి పొడవునా వీధి దీపాలన్నీ వెలుగుతుండడంతో పుర యంత్రాంగం పనితీరుపై స్థానికులు ప్రశ్నలు సంధిస్తున్నారు. ఇకనైనా సిబ్బంది స్పందించి పగటి పూట విద్యుత్ దీపాలు వెలగకుండా చూడాలని సూచిస్తున్నారు.

NOTICE TO SHOW CAUSE (GENERAL FORM)
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT NIRMAL
I.A.NO.175 OF 2025 IN O.S.NO.70 OF 2025

Between:
Vanga Venkat Reddy ...Petitioner/Plaintiff
AND
Smt.Nalla Chinna Ramavva (Die) per her L.Rs.
To ...Respondents/defendants
R-7 Nalla Kishna Chaitanya Reddy S/o. Late Nalla Vidyasagar Reddy, Aged about 40 Years, Occ: Private Employee,
R-8 Nalla Swetha Reddy D/o. Late Nalla Vidyasagar Reddy, Aged about 36 years, Occ: Household.
Both are Residents of H.No.7-2-83/55B, Indhiranagar, Nirmal, Dist: Nirmal-5-41-6.

WHEREAS the above named petitioner has made an appliation to this Court, to brought on record you as a party defendant Under Order XXII Rule 4 C.P.C., as L.Rs. of the deceased defendant No.1, you are hereby warned to appear in this Court in person or through advocate duly instructed on the **20th day of August 2025 at 10.30 AM** to show cause against the application, failing which the said application will be heard and determined exparte.

// PUBLISHED AS PER THE ORDER OF THE HON'BLE COURT //
Sd/- B.SHUBHAKARAN B.Sc., LL.B.,
Government Pleader, Principal District Judge Court,
Nirmal Dist.-504106 (TG)

వర్షం దాటికి కుప్పకూలిన చెట్టు

- విరిగిన విద్యుత్ స్తంభం
- నిలిచిన విద్యుత్ సరఫరా, రాకపోకలకు ఆటంకం
- చెట్టు కొమ్మలు విరిగి దెబ్బతిన్న రెండు కార్లు, ఒక బైక్


రోడ్డు పై విరిగి పడ్డ విద్యుత్ స్తంభం


రోడ్డుకు అడ్డంగా కుప్పకూలిన చెట్టు


చెట్ల కొమ్మలు పడి దెబ్బతిన్న కారు

భైంసా, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ కేంద్రమైన భైంసా పట్టణ ప్రాంతంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో స్థానిక నర్సింహానగర్ కాలనీ పరిధిలో గురువారం అర్ధరాత్రి వేళలో వృక్షం ఒకటి కూకటి వేళ్లతో సహా కుప్పకూలిపోయింది. చెట్టు కొమ్మలు పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడటంతో వాటి దాటికి అనుసందానంగానున్న విద్యుత్ స్తంభం ఒకటి విరిగిపోయి రోడ్డు పై పడిపోయింది. అర్ధరాత్రి వేళలో ఘటన చోటు చేసుకోవడంతో పెను ముప్పు తప్పింది. నిత్యం జనాలు, వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే నర్సింహనగర్ పరిధిలో దినం వేళలో సంబంధిత ఘటన చోటు చేసుకొని ఉంటే పరిస్థితి ప్రమాదకరంగా ఉండేది. విద్యుత్ స్తంభం విరిగి పడి పోవడంతో నర్సింహనగర్ కాలనీ పరిధితో పాటు పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి సమయం నుంచే విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.ఇక అక్కడి ప్రాంతంలో చెట్ల కొమ్మలు పడటంతో అక్కడి ప్రాంతంలో పార్కింగ్ చేసిన రెండు కార్లు, ఒక బైక్ దెబ్బతిన్నాయి. ఇదే క్రమంలో ఒకే రోడ్డు మార్గంలో విద్యుత్ స్తంభం, చెట్టు పడిపోవడంతో బస్టాండ్ నుంచి నర్సింహనగర్ ప్రాంతం మీదుగా ఇతర కాలనీలకు రాకపోకలు పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి, జనాలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు చెపట్టారు. మున్సిపల్ అధికార యంత్రాంగం రోడ్డుపై అడ్డంగా కుప్పకూలిన చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్దరించే వేగంగా పూర్తి చేశారు. ఇక విద్యుత్ శాఖాధికారులు విరిగిన విద్యుత్ స్తంబాన్ని తొలగించి అక్కడి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన అవసరమైన మరమ్మతులు నిర్వహించి విద్యుత్ సరఫరా వ్యవస్థను పునరుద్దరించారు.

సర్వీస్ రోడ్లపై పార్కింగ్ సమస్య

- రాకపోకలకు తీవ్ర అంతరాయం


ఇరువైపులా బైక్‌లు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు

నేరడిగొండ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్లపై వాహనాలు ఇరువైపులా పార్క్ చేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు చిక్కుల్లో పడుతున్నారు. మార్కెట్ ప్రాంతం కావడంతో ఇక్కడి రద్దీ రోజు రోజుకు పెరుగుతోంది. కానీ నియమిత స్థలాల్లో పార్కింగ్ ఏర్పాట్లు లేకపోవడంతో వాహనదారులు రోడ్డు పక్కనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఈ రోడ్డు గుండా ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడుతోంది. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను కేటాయించాలని, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు, వ్యాపారులు స్థానిక అధికారులు, పోలీసులను కోరుతున్నారు. మరోవైపు రవాణా శాఖ ఈ సమస్యపై స్పందించి త్వరిత గతిన పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు.

బురద రోడ్లతో అవస్థలెన్నో!

- వర్షం పడితే రాకపోకలకు బ్రేక్
- అత్యవసర సమయంలోనూ తప్పని తిప్పలు


బురద రోడ్డులో కూరుకుపోయిన ఆటోను తోస్తున్న గ్రామస్థులు


చిత్తడిగా మారిన రోడ్డుపై కాలినడకన వెళుతున్న ప్రజలు

నేరడిగొండ, జూలై 25 (ఆంధ్రజ్యోతి): వర్షం కురిస్తే చాలు.. మండలంలోని లక్ష్మీపూర్, అద్దాల తిమ్మాపూర్, పీచర గ్రామాల రోడ్లన్ని చిత్తడిగా మారుతున్నాయి. పూర్తిగా బురదమయంగా మారడంతో వాహనాల రాకపోకలతో పాటు కనీసం కాలినడకన ఈ రోడ్ల గుండా వెళ్లలేని దుస్థితి నెలకొంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రయాణం నరకయాతనగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి రోడ్లు పూర్తిగా జారి వాహనాలెక్కడికి కదలలేని స్థితికి చేరాయి. ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఎదురవుతుందని వాపోతున్నారు. గురువారం చిత్తడిగా మారిన రోడ్డుపై ఓ ఆటో కూరుకుపోయింది. దీంతో జనాలు ఆటోను తోస్తూ కనిపించా రు. ఈ గ్రామాలకు చెందిన ప్రజలకు ఆరోగ్యసమస్యలు తలెత్తినప్పు డు, నిత్యావసరాల కొనుగోలు, అత్యవసర పరిస్థితుల్లో 25 కిలోమీటర్ల దూరంలోని నేరడిగొండ మండల కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. అయి తే రోడ్ల గుండా వెళ్లడం సవాలుగా మారిందని పేర్కొంటున్నారు. వ ర్షం కురిస్తే ఇంట్లో నుంచి బయటకు అడుగుపెట్టని దుస్థితి నెలకొంటుందని వాపోతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా తమ పరిస్థితులు మాత్రం అలాగే ఉండిపోతున్నాయని పేర్కొంటున్నారు. ప్రజాప్రతినిధు లు ప్రతీసారి వాగ్దానాలు చేయడమే తప్పా సమస్యలను పరిష్కరించ డం లేదని అంటున్నారు. వ్యవసాయ పనుల కోసం ఎరువులు, మందు లు తీసుకురావాల్సిన అవసరం ఉన్నా, వర్షం కారణంగా రోడ్లు బురదమయంగా మారడంతో వాహనాలు అందులో కూరుకుపోతున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో కనీసం ఆస్పత్రికి వెళ్లడం సాధ్యపడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రేషన్‌కార్డు మంజూరైందా.. కాలేదా..?

- లబ్ధిదారుల సౌలభ్యం కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన వెబ్‌సైట్


వివరాలు నమోదు చేయగానే కనిపించే రేషన్ కార్డు స్థితి ఇలా..

ఇచ్చోడ, జులై, 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. వీటన్నింటికీ తెల్ల రేషన్‌కార్డు తప్పనిసరి కావడంతో అవి లేని ఎంతో మంది నిరుపేదలు గతంలో అనర్హులుగా మిగిలారు. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల మంజూరుకు శ్రీకారం చుట్టింది. అర్హత ఉండి కార్డు లేనివారు, పాత రేషన్‌కార్డులోని పేర్ల తొలగింపు, మార్పులు చేర్పుల కోసం లబ్ధిదారులు సమీపంలోని మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు ప్రక్రియ పూర్తయ్యాక కార్డు మంజూరైందో.. లేదోనని తెలుసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని లబ్ధిదారుల సౌలభ్యం కోసం ప్రభుత్వం ఒక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిద్వారా ఎఫ్ఎస్‌సీ కార్డు స్థితి ఇట్టే తెలుసుకోవచ్చే. అదే (Epds.telangana.gov.in) వెబ్‌సైట్. ఇందులోకి వెళ్లి మొ దట ఎఫ్ఎస్‌సీ సెర్చ్ ఎంచుకోవాలి. తర్వాత కనిపించే రేషన్‌కార్డు సెర్చ్ బాక్స్‌పై క్లిక్‌చేయాలి. ఎఫ్ఎస్‌సీ అప్లికేషన్ సెర్చ్‌పై క్లిక్‌చేయాలి. అనంతరం కనిపించిన బాక్సులో మీసేవలో రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసిన అప్లికేషన్ నెంబరు, మీయొక్క జిల్లా పేరు నమోదు చేయాలగానే మీ రేషన్ కార్డు స్థితి తెలుస్తుంది. ఏ స్థాయి లో పెండింగ్‌లో ఉంది. కార్డు మంజూరైందా.. లేదా వంటి వివరాలు ఆన్‌లైన్‌లో కనిపిస్తాయి. మీ స్థితిని బట్టి మీరు ఎక్కడికి వెళ్లాలో మీకు తెలుస్తుంది.

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను **ఆగస్టు 06, 2025న** ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.


రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :బాటుపల్లి	
279962002619	మహేష్ రెడ్డి మేడ
శాఖపేరు :బోధన్	
376962007180	సభావత్ సుభాష్
శాఖపేరు :దేశిటెక్యాల్	
221857000124	యాసాని మధుసూధన్ రెడ్డి
శాఖపేరు :హైదరాబాద్- అపర్ణ జెనిత్	
784057000028	కొమ్మవరపు చంద్రశేఖర్
శాఖపేరు :హైదరాబాద్-జినస్ వ్యాలీ	
775457000011	షేక్ ఒమర్ మీర షరీఫ్
775462000232	షేక్ ఒమర్ మీర షరీఫ్
శాఖపేరు :హైదరాబాద్- కోఠి	
194162001415	గజేంద్ర కుమార్
శాఖపేరు :హైదరాబాద్- కూకట్‌పల్లి మెయిన్ రోడ్	
416657000018	చిటిపోతు గాయత్రి
శాఖపేరు :హైదరాబాద్- ఎల్బీనగర్	
131462003887	అంబాల మహేష్
131462003708	శంబు రవిశంకర్

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
131462003723	శంబు రవిశంకర్
శాఖపేరు :హైదరాబాద్ -మయూరినగర్	
477962000140	పవన్ కుమార్ కె
శాఖపేరు :హైదరాబాద్-నిజాంపేట II	
492157000023	ప్రశాంత్ వర్ధన్
శాఖపేరు :హైదరాబాద్- సైనిక్‌పురి	
232162001265	మంజునాథ పిళ్లై
శాఖపేరు :హైదరాబాద్-బేగంపేట	
018357000233	పుదుచెరి లక్ష్మీకాంత్
శాఖపేరు :హైదరాబాద్-మాదాపూర్	
004057001014	దుర్గేష్ కుమార్ మండల్
శాఖపేరు :హైదరాబాద్-పంజాగుట్ట	
020262008557	నందిని చౌదరి యలమంచిలి
శాఖపేరు :హైదరాబాద్- తెలంగాణ ఫుడ్స్	
772162000181	గాజుల రమేష్
శాఖపేరు : కోరట్ల	
775557000013	బైరి గంగాధర్
775562000829	బైరి గంగాధర్
775562000830	బైరి గంగాధర్

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :మెదక్	
069062024502	బిట్ల మురళి
శాఖపేరు : మేడారం	
220962001413	సంఘం రాజ్ కుమార్
శాఖపేరు :నల్గొండ	
059962009873	షేక్ గాలిబ్
శాఖపేరు :నందిగ్రామ్	
223262002252	ఆవునూరి నరేష్
223262002631	ఆవునూరి నరేష్
223262000515	వుద గోపి
శాఖపేరు :నర్సాపూర్-సిసిసి ఎక్స్ రోడ్	
802857000011	కొల్లూరి నాగరాజు
శాఖపేరు :నిర్మల్	
153357000276	మహ్మద్ అబ్దుల్ హసీముద్దీన్
శాఖపేరు :రామంతాపూర్	
223462000534	వుద గోపి
223462000535	వుద గోపి
శాఖపేరు :సూర్యాపేట	
280762009581	వల్లాసు శ్రీనివాస్
శాఖపేరు :వరంగల్-జెపిఎన్ రోడ్	
092262009303	ఫైజాన్ బేగ్ మిర్జా
092262009410	ఫైజాన్ బేగ్ మిర్జా
శాఖపేరు : ఐఎవి	
530262000057	బోడిచర్ల హరి

తేది: 26.07.2025
ప్రదేశం : హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి,రంగారెడ్డి, నల్గొండ, హన్మకొండ, మెదక్, పెద్దపల్లి, జగిత్యాల్, నిజామాబాద్,నిర్మల్, సూర్యాపేట,మంచిర్యాల్, నాగర్ కర్నూల్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున





కదిలిలో ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న పాలకవర్గం



భైంసాలోని శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళా భక్తులు

ఫటాఫట్

పత్తి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి



- ఈర్ల చరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి, కుభీర్

ప్రశ్న: మండలంలో సాగు విస్తీర్ణ ఈ యేడు ఖరీఫ్‌లో ఏం పంటలు ఎంత విస్తీర్ణం సాగు చేస్తున్నారు?

జవాబు: మండలంలో మొత్తం దాదాపు 50వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం ఉంది. ఈయేడు ఖరీఫ్‌లో 22వేల ఎకరాల్లో పత్తి పంట, 23వేల ఎకరాల్లో సోయాబిన్, 3వేల ఎకరాల్లో కంది, 2వేల ఎకరాల్లో మొక్కజొన్న, 500ల ఎకరాల్లో పసుపు, 500 ఎకరాల్లో మిశ్రమ పంటలు సాగు చేశారు.

ప్ర: పత్తి పంటను ఆశించే రసం పీల్చే పురుగు నివారణకు రైతులు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.

జ: మండల వ్యాప్తంగా ప్రధానంగా పత్తి, సోయాబిన్ పంటలు సాగవుతున్నాయి. ప్రస్తుతం ఈ పంట 30-45 రోజుల దశలో ఉంది. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వివిధ రకాల రసం పీల్చే పురుగులు ఆశించే ప్రమాదం ఉంది. పచ్చదోమ తల్లిపిల్ల పురుగులు గుంపులుగా ఆకు అడుగు భాగం నుంచి రసాన్ని పిలుస్తాయి. దీంతో మొక్కలు పసపు రంగు, తరువాత ఎరుపు రంగుగా మారి ఎండిపోతాయి. నివారణకు లీటర్ నీటికి 0.3గ్రాములు ఫ్లోనికమిడ్ లేదా 1.5గ్రాముల ఎసిపేట్ కలిసి పిచికారి చేయాలలి. పేను బంక నివారణకు లీటరు నీటికి 0.2 గ్రాముల ఎసిటామి ప్రిడ్, లేదా 0.2 గ్రాముల థయోమిథాక్సిన్ కలిపి పిచికారి చేయాలి.

- కుభీర్, ఆంధ్రజ్యోతి



● రోగులకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యుడు

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీగా వైద్యుల పోస్టుల ఖాళీలు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిస్థితి మరీ దయనీయం
- పారామెడికల్ పోస్టులు సైతం భారీగా ఖాళీ
- నియామకాల భర్తీకి కాంట్రాక్టు ప్రాతిపదికన కలెక్టర్లకు అధికారం

ఆరోగ్య శాఖలో ఖాళీలు

నిర్మల్, జూలై 25(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామీణ ప్రాంత ప్రాథమిక ఆరోగ్య వైద్యం దయనీయంగా తయారయ్యింది. అందులోనూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా సగం ఏజెన్సీ ప్రాంతం విస్తరించి ఉన్న ప్రాంతాల్లోను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల పోస్టులు భారీగా ఖాళీగా ఉన్నాయి. అలాగే భారీ ఎత్తున పారామెడికల్ పోస్టులు సైతం ఖాళీగా ఉండడంతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు క్రమంగా తగ్గిపోతున్నాయి.

వైద్యుల పోస్టులు భారీగా ఖాళీ

ఇటీవల ఉన్నత చదువుల కోసం వెళ్లిన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 20 మందికి పైగా వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రెగ్యులర్ డాక్టర్ల పోస్టులు అన్ని ఖాళీగా ఉండడంతో ఆ స్థానాల్లో కనీసం కాంట్రాక్టు డాక్టర్లను కూడా భర్తీ చేయలేదు. నిర్మల్ జిల్లాలో ఏడుగురు, మంచిర్యాల జిల్లాలో ఆరుగురు, ఆదిలాబాద్ జిల్లాలో నలుగురు, ఆసిఫాబాద్ జిల్లాలో నలుగురు చొప్పున రెగ్యులర్ డాక్టర్లు ఉన్నత చదువుల కోసం వెళ్లిపోయారు. దీంతో ఆ పోస్టులు అన్ని ఖాళీగానే ఉన్నాయి. వాటిని భర్తీ చేసే విషయంలో ప్రభుత్వం నుంచి ఇప్పటి దాకా స్పష్టత లేదు.

రిటైర్మెంట్లతో పారామెడికల్ ఖాళీలు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా పారామెడికల్ పోస్టులు పెద్దమొత్తంలో ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికే ఖాళీగా ఉన్న పోస్టులకు తోడు.. గడిచిన ఏడాది కాలంగా పెద్ద మొత్తంలో పారామెడికల్ ఉద్యోగులు పదవి విరమణ పొందిన నేపథ్యంలో ఆ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. గ్రామస్థాయిలో పని చేసే ఏఎన్ఎం పోస్టులు సుమారు 40 శాతం పైగా ఖాళీగా ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పదోన్నతులు ఇవ్వడంతో మరో 10 శాతం ఏఎన్ఎం పోస్టులు ఖాళీ అయ్యాయి. రెండవ ఏఎన్ఎం పోస్టులు కూడా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సుమారు వందకు పైగా ఖాళీగా ఉన్నాయి. ఇటీవలి కాలంలో రెగ్యులర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎం పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ ఆ పోస్టులు భర్తీ కాలేదు. దీంతో ప్రాథమిక ఆరోగ్యం గ్రామ ప్రాంతాల్లో అయోమయంగా తయారైంది.

నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ జిల్లాలో 16 ప్రాథమిక వైద్య, ఆరోగ్య కేంద్రాలు, మూడు బస్తీ దవాఖానాలు, మరో మూడు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 73 పల్లె దవాఖానాలు, 33 సబ్ సెంటర్లు ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే పారామెడికల్ సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేకపోవడంతో కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

వైద్యుల పోస్టులు భర్తీ చేస్తాం : డాక్టర్ రాజేందర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, నిర్మల్



జిల్లాలో వైద్యుల పోస్టులతో పాటు పారామెడికల్ సిబ్బందికి సంబంధించిన పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తమే. త్వరలో నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నాం. జిల్లాలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నాం.

కదిలి, కాల్వ ఆలయాల్లో ప్రారంభమైన శ్రావణ మాస ఉత్సవాలు

దిలావర్‌పూర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని పురాతన ఆలయాలైన కదిలి పాపహరేశ్వర స్వామి ఆలయం, కాల్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలు శ్రావణ మాసం పూజలు అందుకునేందుకు సిద్ధమయ్యాయి. శుక్రవారం ఆయా దేవస్థానాల పాలకవర్గాలు కలశ పూజ, ధ్వజారోహణ పూజలు చేసి ఉత్సవాలు ప్రారంభించాయి. శ్రావణ మాసంలో ప్రతీ శని, సోమవారాల్లో ఆయా ఆలయాలకు భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించాయి.

● ఆలయాల్లో మొదలైన శ్రావణ సందడి

భైంసా: మున్సిపల్ కేంద్రమైన భైంసాలో శుక్రవారం మహిళా భక్తుల కోలాహలం మధ్య శ్రావణ మాసపు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయా వార్డుల పరిధిలో గల ఆలయాల్లో శ్రావణ సందడి మొదలయ్యింది. శ్రావణ మాసం తొలి రోజును పురస్కరించుకొని మహిళలు అధికసంఖ్యలో ఆలయాలకు తరలివెళ్లి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రధానంగా శివాలయాలల్లో భక్తుల సందడి అధికంగా కనిపించింది. వేకువ జాము వేళలోనే మంగళ హారతులతో మహిళలు ఆలయాలకు వెళ్లి శివ లింగములకు వివిధ పత్రాలతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేపడుతూ తమతమ మొక్కులు తీర్చుకున్నారు.

ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారిగా హరికిరణ్



భైంసా, జూలై 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఐఏఎస్ అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించింది. ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సీ.హరికిరణ్‌ను నియమించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయాలని ప్రత్యేకాధికారులకు ప్రభుత్వం సూచించింది. ఆయా జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడాలని ఉత్తర్వులో పేర్కొంది.

కడెం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

● ఒక వరద గేటు ఎత్తివేత

● దిగువన గోదావరిలోకి వదులుతున్న వరద నీరు

కడెం, జూలై 25(ఆంధ్రజ్యోతి): గత రెండు మూడు రోజులుగా క్రమం తప్పకుండా కురుస్తున్న వర్షాలకు కడెం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 700 అడుగులు కాగా ప్రస్తుతం 695.200 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతమైన ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న కారణంగా వాగులు వంకల ద్వారా 5470 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై శుక్రవారం రాత్రి ఒక వరద గేటు ఎత్తి... దిగువనున్న గోదావరిలోకి 4424 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు దిగా ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామాల ప్రజలను ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులతో పాటు రెవెన్యూ పోలీస్ శాఖకు చెందిన అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.



స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలిస్తున్న డీఈవో

నాణ్యమైన విద్యను అందించాలి

కుంటాల, జూలై 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీఈవో రామరావు అన్నారు. శుక్రవారం మండలంలోని కల్లూరు హైస్కూల్‌తో పాటు ప్రైమరీ స్కూల్ను ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలో కొనసాగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆయన పరిశీలించారు. హైస్కూల్‌తో పాటు ప్రైమరీ స్కూళ్లలో విద్యార్థులకు ఉపాధ్యాయల బోధన తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో నర్సయ్య, ఎంఈవో ముత్యం, హెచ్ఎం రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

జిల్లా అధికారి ఆకస్మిక తనిఖీ

కుభీర్, జూలై 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కుభీర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం నిర్మల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాదవ్ పరుశురాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అధ్యాపకులు సమయ పాలన పాటించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ పి.సునీల్‌కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు

నిర్మల్ రూరల్, జూలై 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నందు ఇంటర్ పూర్తయిన మహిళా విద్యార్థులు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని పత్రిక ప్రకటనలో కళాశాల ప్రిన్సిపాల్ బి. కవిత తెలిపారు. డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు చివరి తేదీ ఈ నెల 31 అని తెలిపారు. అర్హత గల ఎస్సీ మహిళా అభ్యర్థులు నేరుగా కళాశాలలో దరఖాస్తు అందజేయాలని తెలిపారు. ఎస్సీ కేటగిరీలో సీట్లు ఖాళీగా ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

దస్తురాబాద్, జూలై 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ అన్నారు. మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాలను శుక్రవారం మండల విద్యాధికారితో కలిసి సందర్శించి మాట్లాడారు. చిన్ననాటి నుంచే పరిశుభ్రత అలవర్చుకుంటే అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్నారు. ప్రధానోపాధ్యాయుడు చందు, తదితరులు పాల్గొన్నారు.

నూతన రేషన్ కార్డులతో అర్హులకు మేలు

● కలెక్టర్ అభిలాష అభినవ్ ● ముధోల్‌లోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ ● పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

ముధోల్, జూలై 25(ఆంధ్రజ్యోతి): నూతన రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేదల ప్రజలందరికీ ఎంతో మేలు చేకూరిందని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నూతన రేషన్ కార్డుల జారీతో పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందుతాయన్నారు. ముధోల్ నియోజకవర్గానికి సంబంధించి 11 వేల 352 నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 17,609 మంది కుటుంబ సభ్యుల పేర్ల మార్పు, చేర్పులు జరిగాయన్నారు. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో రేషన్ కార్డులు లేని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇక నుంచి ఆ సమస్యలు తీరిపోతాయని చెప్పారు. తర్వాత ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ.. నూతన రేషన్ కార్డుల పంపిణీ చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రేషన్ బియ్యాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఉచిత బియ్యాన్ని బయట అమ్ముకోకుండా వినియోగించుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు కలెక్టర్, ఎమ్మెల్యేలు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఇందులో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శివ కుమార్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



ముధోల్‌లో రేషన్ కార్డులను అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

● జీపీవో, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్ చైన్‌గేట్: ఈనెల 27వ తేదీన (ఆదివారం) జరగబోయే గ్రామ ఎ అధికారులు (జీపీవో), లైసెన్సుడ్ సర్వేయర్ల నియామక పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జీపీవో పరీక్ష నిర్వహణకు పట్టణంలోని చాణక్య పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, మొత్తం 55 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే పరీక్షకు అభ్యర్థులను 10 గంటలలోపు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. ఈ పరీక్షకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని వెల్లడించారు.

ఆర్జీయూకేటీలో ఇంక్యుబేషన్ సెంటర్

● అవగాహన సదస్సులో వైస్ చాన్సలర్ ప్రొ.గోవర్ధన్

బాసర, జూలై 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఆవిష్కరణలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బాసర ఆర్జీయూకేటీలో ఇంక్యుబేషన్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు వైస్ చాన్సలర్ ప్రొ.గోవర్ధన్ చెప్పారు.ఆవిష్కరల పరిరక్షణకు మార్గనిర్దేశంతో ఆవిష్కరణలకు అవగాహన-మేధస్సుకు రక్షణ అంశంపై శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ తరహా శిక్షణలు ఆవిష్కరణలకు ప్రోత్సాహకరంగా ఉంటుందని చెప్పారు. ఆవిష్కరణ అనేది విద్యార్థుల చదువులో భాగమయ్యేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే క్యాంపస్‌లో ఇంక్యూబేషన్ సెంటర్ ను అందుబాటులోకి తెనున్నట్లు పేర్కొన్నారు. ఉత్పత్తుల అభివృద్ధి, మార్పుల ఆవశ్యకత, మార్కెట్ డిమాండ్లను గమనిస్తూ ఆవిష్కరణలు జరగాలని సూచించారు. ఆర్థిక ప్రోత్సాహం కల్పించినప్పుడే చిన్న ఆలోచనలే పెద్ద మార్కెట్ ఆకర్షించగలవని వివరించారు. దుష్ప్రభావాలను గుర్తించి వాటికి సాధ్యమైన పరిష్కారాలను కనిపెట్టడమే నిజమైన ఆవిష్కరణ అని పేర్కొన్నారు. ఒక కొత్త ఆవిష్కరణ కాపీరైట్స్‌డిజైన్ రిజిస్ట్రేషన్ ,పేటెంట్ డ్రాఫ్టింగ్ వంటి ముఖ్యాంశాలపై నిపుణులు దాసరి అయోధ్య వివరించారు. ప్రపంచ వాణిజ్య సంస్థలో భారతదేశం వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నప్పటికీ ఇక్కడి విశ్వవిద్యాలయాల్లో ట్రేడ్,ఆవిష్కరణలపై ప్రత్యేక కోర్సులు అందుబాటులో లేక వాటిపై అవగాహన ఏర్పాడడంలేదని ఓఎస్డీ ప్రొ.మురళిదర్శన్ అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థులు(ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న వీసీ)

● కెరీర్‌పై విద్యార్థులకు మార్గదర్శకం

క్యాంపస్‌లో ఇంజనీరింగ్ మూడవ,నాలుగవ సంవత్సరం విద్యార్థులకు భవిష్యతు కెరీర్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఇంజనీరింగ్ తర్వాత మీ మార్గం ఏంటి అనే అంశంతో ప్రముఖ కోచింగ్ సంస్థ ఏస్ ఇంజనీరింగ్ అకడెమీ ఫ్యాకల్టీ మోహన్ త్రినాథ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

ఎమ్మెల్యే బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

● మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, జూలై 25(ఆంధ్రజ్యోతి): నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైదరాబాద్‌లో ఉంటూ బ్లాక్‌మెయిన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి కాంగ్రెస్ నేత అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా డబ్బుల కోసంమే ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. మహేశ్వర్ రెడ్డి చేస్తున్న బ్లాక్‌మెయిల్ రాజకీయాల తాలూకు అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. తాను కష్టపడి సాధించిన మెడికల్ కళాశాల మహేశ్వర్ రెడ్డి కారణంగా రద్దయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. మెడికల్ కళాశాల అభివృద్ధి కోసం తాను మంత్రిగా ఉన్న సమయంలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తే వివిధ కారణాలతో ఎమ్మెల్యే అడ్డుకోవడం ఎంత వరకు సమంసజమన్నారు. నిర్మల్ ప్రభుత్వ కళాశాలలో ప్రతి సంవత్సరం వంద మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని పలు అంశాలపై మాట్లాడారు. ఈ సమావేశంలో ఎఫ్‌ఎసీఎస్ చైర్మన్ ధర్మాజీగారి రాజేందర్, బన్సపల్లి పీఏసీఎస్ చైర్మన్ రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఓస రాజేశ్వర్, ఏ. చిన్న రామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముడుసు సత్యనారాయణ, రఘునందన్ రెడ్డిలతో పాటు అమరవేణి నర్సాగౌడ్, పాకాల రామచందర్, నాళం శ్రీనివాస్, గంగారెడ్డి, చిట్యాల రమేష్ రెడ్డి, రాంనగర్ రవి, వినయ్, కొప్పుల శ్రీధర్, తదితరులున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం: భైంసా ఏఎస్పీ

భైంసా, జూలై 25 (ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణకే పోలీసు శాఖ నిరంతరం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తుందని భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం భైంసాలోని రాహుల్ నగర్ కాలనీ పరిధిలో పట్టణ పోలీసుశాఖ చేపట్టిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో పాల్గొని మాట్లాడారు.. అసాంఘిక కార్యకలపాలను కట్టడి చేసేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో అనుమానితంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కొత్తగా ఇండ్లలో అద్దెకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నా తర్వాతే అద్దెలకు ఇవ్వాలని సూచించారు. భైంసా పట్టణాన్ని నేరరహిత పట్టణంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు రక్షణ కల్పించేందుకు తాము పని చేస్తున్నామని వివరించారు. నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో ముఖ్యమని, ఆ దిశగా ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలు సైబర్‌క్రైమ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, తెలియని మెసేజ్‌లను, లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. తమ పిల్లల యొక్క మొబైల్ ఫోన్ వినియోగాన్ని తరుచు పరిశీలిస్తు ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారితో పాటు సంబంధిత వాహన యాజమానులపై సైతం చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైన గంజాయి సేవించడం గానీ, విక్రయించినట్లు, రవాణా చేస్తున్నట్లు ఉంటే వెంటనే 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు. అంతకుముందు సరైన పత్రాలు లేని 85 ద్విచక్ర వాహనాలను, ఆటో, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. ఇందులో పట్టణ సీఐ గోపినాథ్, ఎస్సై నవనీత్ రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.



కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఏఎస్పీ అవినాష్ కుమార్, టౌన్ సీఐ